# పఠనము - 5
# ప్రార్థన : -
# రెండు - మార్గములు గల సంభాషణ

## మనము ఎందుకు ప్రార్థించవలెను ?

ప్రార్థనఅనునది దేవుని స్వరమును వినుట మరియు ఆయనతో మాట్లాడుట. ప్రతీ దినము మనము దేవుని ప్రార్థించుటకు కొంత సమయమును కేటాయించుట అవుసరము. ఇది దేవునితో సంబంధమును కలిగియుండుటకు ఉపయోగపడును మరియు ఆయనతో సంభాషణ చేయుట. దేవుడు నీతో మాట్లాడాలను కొంటున్నాడు. ఆయన సహాయము కోరుకోవాలని అను కొంటున్నాడు మరియు మనతో ఆయన మాట్లాడాలని అనుకొను చున్నాడు. దేవుడు మనలను ప్రేమించుచూ, జాగ్రత్తగా చూచును. నిజముగా, దేవుడు మనలను ఎన్నడూ, విడవడు ఎడబాయడు (హెబ్రీ 13:5ను చూడుము) నీ ప్రార్థనా జీవితము ద్వారా దేవునితో నీ సంబంధము ఎదుగుము, అసలు ఆయన లేకుండా, నీవు ఎట్లు ఎదుగుచున్నావో అద్భుతమైన విషయము.

## యేసు ఎక్కడ సరిపోవును?

దేవుని కుమారుడు, యేసు, మనవలే మానవుడే, ఆయన మానవలే అన్ని సమస్యలను ఎదుర్కొన్నాడు. అందువలన, మనకు ఏమి కావలెనో ఆయనకు తెలియును (హెబ్రీ 4:15) ఇపుడు ఆయన దేవుని కుడి పార్శ్యమున కూర్చొని, మన కొరకు మధ్యవర్తిగా విజ్ఞాపణ (ప్రార్థణ) చేయుచున్నాడు (రోమా 8:34 చూడుము) దేవునికిష్టమగున్నట్లు, యేసు మనతో స్నేహము చేయవలెనని, జీవించవలెనని ఆశించుచున్నాడు. మనము ఎక్కడకు వెళ్ళినను,ఆయన పరిశుద్ధాత్మతో మనతో వెళ్ళుచున్నాడు. ఆయన ఎల్లప్పుడు మనకు కాపుదల కొరకు, సహాయము కొరకు ప్రార్థించుచున్నాడు. మన సమస్యలు, మన ఆనందము ఆయనతో పంచుకొనవచ్చును, నిజముగా ప్రతీ జీవిత పరిస్థితులు ఆయనతో ఆనందపర్చబడుచున్నవి. ఇప్పుడు మనము దేవుని పిల్లలము, మరియు యేసుతో మనము సహవారసులమై యున్నాము (రోమా 8:17)

## మనము ఎట్లు ప్రార్థించవలెను?

మనము నూతన క్రైస్తవులముగా ఉంటూ, మనకు చాలా తక్కువ జ్ఞానము దేవుని గూర్చి ఉన్నాదని దేవునికి తెలియును, అయితే మనకు ఆయన సహాయము చేయాలనుకుంటున్నాడు. అయితే మనకు కావలసిన వాటిని ఆయనను అడిగిన యెడల, మనకు గ్రహించును. అయితే దీనికంటే, ఎక్కువ మనము ఎదుగుటకు, మనము ప్రార్థించుటకు ఆరంభించాలి (ఎఫెసీ 6:18ను చూడుము) అయితే చివరిగా దేవుడు మన ప్రార్థనలో ఏవిధముగా ప్రత్యక్షపర్చబడవలెనో లేక పరిశుద్ధాత్మచే నడిపింపబడవలెనో తెలుసుకొనుచున్నాడు. పరిశుద్ధాత్మే మనకు సలహాదారుడు గాను మరియు విచారదకర్తగా గాను పనిచేయుచున్నాడు (యోహాను 14:16,26) మరియు ఆయన మనము ఏవిధముగా బోధించవలెనో తెలియజేయును (రోమా 8: 26,27) దేవుడు మన ప్రార్థనలు విని సమాధానము దయచేయువాడు, ప్రార్థించవలెనని ఆయన మనకు హెచ్చరించుచున్నాడు.

> "ప్రార్థన చేయుట యందు నిలుకడ ఉండి కృతజ్ఞత గలవారై దాని యందు మెళకువగా "ఉండుడి". (కొలస్సీ 4:2)

నిజముగా మనము ఇట్లుండవలెను,

> "దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనల చేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి". (ఫిలిప్పీ 4:6)

ఈ వచనమును బట్టి దేవుని ప్రతీ కార్యము కొరకు కృతజ్ఞత గలిగి, ప్రార్థనా జీవితము కొరకు దేవుడు మన ప్రార్థనలు వినుచున్నందుకు వందనములు తెలుపవలెను.

## సరియైన గురి

మనము ప్రార్థించునపుడు దేవుని కిష్టులై యుండవలెను గాని నిన్ను నీవు కాదు. యాకోబు 4:3లో ఇలా చదువబడుచున్నది.

> "మీరడిగినను మీ భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు గనుక మీకేమియు దొరుకుటలేదు".

మనము ప్రార్థించునపుడు సరియైన గురిని కలిగి ప్రార్థించవలెనని దేవుడు

చెప్పుచున్నాడు. అయితే మనము ఎట్లు ప్రార్థించుచున్నామో కాదు. అయితే మన ప్రార్థనలో సరియైన గరి యున్నట్లైతే, దేవుడు మనలను వినును. మనము ప్రార్థించిపుడు ప్రత్యేకమైన మతపరమైన భాషలు మాట్లాడనవసరము లేదు. అంతేకాక, మనము సిద్దపర్చబడిన ప్రార్థన చేయవనవసరము లేదు (యోహాను 16:24) నీ గురిని నీవు పరీక్షించుటకు, నీవు ప్రార్థించు ప్రార్థన దేవుని మహిమార్థమై మరియు ఆయన రాజ్య విస్తరణకై యున్నదో లేదో నిన్నునీవు పరీక్షించుకొనవలెను.

## పవిత్ర హృదయముతో ప్రార్థించుము.

మనము ప్రార్థించునపుడు దేవుని యెదుట పవిత్రముగా ఉండి, ఆయన యెదటకు వచ్చినపుడు విశ్వాసముతో ఉండి, ఆయన నేత్రములలో కళ్ళు పెట్టి చూపించున్నట్లు ఉండవలెను (హెబ్రీ 4:16) ఒకవేళ నీవు పాపము చేసిన్నట్లైతే, నీ పాపములను ఒప్పుకొని, క్షమించమని దేవునిని అడుగువలెను (1 యోహాను 1:9) ఆలాగుననే ఇతరులను క్షమించవలెనని దేవుడు మనకు చెపుతున్నాడు, ఎందుకంటే ఆయన యేసు నందు మనలను క్షమించియున్నాడు (మత్తయి 6:14,15) ఒక్కసారి మనము ఇలా చేసిన్నట్లైతే, మనము దేవుని యెదుటకు ధైర్యముతో రాగలము, ఎందుకంటే మనకుత ఖండించు హృదయములు ఉండవు. ఆయన కావలసిన విధానములో మనము ఒప్పుకొంటే విధేయత చూపితే, మనము ఏదైనను అడిగి పొందవచ్చును (1 యోహాను 3:21-24)

## మనము ఇతరులతో ప్రార్థించవచ్చునా?

> "ఏలమనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారమధ్యన ఉందును అని చెప్పెను." (మత్తయి 18:20)

మనము ఒంటరిగా అను దినము దేవునితో ప్రార్థించువలెను. ఏది ఏమైనా, క్రైస్తవులు కలిసి గుంపుగా ప్రార్థించితే ఎక్కువ శక్తివంతముగా పని అగును, అని బైబిలు చెపుతున్నది. (అపో 4:23,24; అపో 12:12) మీ ప్రాంతీయ సంఘములను అడిగి వారి ప్రార్థనా కూటములు సమయములను తెలుసుకొనుము.

## ప్రార్థనా సలహాలు :

— బైబిలు చదువుటతో పాటు అనుదినము ప్రార్థన చేయవలెను.

— ప్రతి దినము తప్పని సరిగా ఐదు నిమిషములు ప్రార్థించవలెను. నీవు దేవునితోగల

సంబంధమును ఎదుగుచూనుండగా, ఆ ఐదు నిమిషములు నీకు చాలవు అని నీవు తెలుసుకొందువు. ఆ విధముగా ప్రతీ విషయములోను నీవు దేవుని యొద్దకు ఆయన చిత్త మేమిటో నీవు తెలుసుకొందువు.

— నెమ్మదిగా నీవు ప్రార్థించుటకు చక్కని చోటు, ఎక్కడా అభ్యంతరములు జరుగుచోటును కనుగొందువు.

— ప్రార్థనా సమయముల యందు దేవుడు మనతో మాట్లాడుటకు మన గదిని వదిలి వెళ్ళవలెను.

— మనము ప్రార్థించునపుడు యేసు నామమున తండ్రియైన దేవునికి ప్రార్థించవలెను. ఆపై బైబిలు ఏమని చెప్పుచున్నదో ఆ విధముగానే చేయుచు, దేవుని చిత్తమును ఎరుగుదుము. (యోహాను 14:13, యోహాను 16:23)

— మన ప్రార్థన సమయములోనే దేవుడు ఎవరో మనకు, తెలియును కావున ఆయనను స్తుతించవలెను, మరియు మనకు మరియు ఇతరులకు ఏమిచేసియున్నాడో దానిని గూర్చి దేవునికి కృతజ్ఞతలు తెలుపవలెను.

## ప్రశ్నలు మరియు అంశములు :

1. మార్కు 11:22-25 వచనములు చదివి ఈ క్రిందనున్న ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము ?
   ఎ) ఈ వచనములు ఎవరికి వర్తించును ?
   బి) ప్రార్థన ద్వారా మనము ఏమి చేయగలము?
   సి) మనము ప్రార్థించునపుడు మన హృదయ పరిస్థితి ఏమిటి?
   డి) మనము ప్రార్థించక మునుపు మనము ఏమి చేతుము ?
2. నీవు ప్రార్థన యందు నమ్మికయెడల,నీవు ఏమి అనుగ్రహింపబడును? (మత్తయి 11:21,22)
3. మన ప్రార్థనలు దేవుడు వినునని ఎంత వరకు నిశ్చయిత కలిగియుందుము? (1 యోహాను 5:14,15)
4. మన ప్రార్థనలు ఎంతవరకు దేవుడు జవాబిచ్చును? (ఎఫెపీ 3:20)
5. దేవుని వద్దనుండి ప్రార్థనలో ఏదైన తప్పుచేసిన యెడల ఎంతవరకు మనము

పొందనేరము? (యాకోబు 4:2)

6. నేను దేవుని చిత్త ప్రకారము ప్రార్థించుచున్నాడనని ఎంతవరకు నమ్మవలెను అయినను మన ప్రార్థినలు జవాబు దొరుకుటలేదు. (హెబ్రీ 10:35,36)

7. ఏవిధమైన సంగతుల కొరకు మనము ప్రార్థించవలెను (మత్తయి 9:38, 1 తిమోతి 2:1,2; యాకోబు 1:5)

8. మత్తయి 6:5-15లో చదివి, వాటిలో యేసు తన శిష్యులకు ఎట్లు ప్రార్థించవలెనో తెలుపుచున్నాడు, కావున ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము :

ఎ) ఎక్కడ మనము ప్రార్థించవలెను (6 వచనము)

బి) పెద్ద ప్రార్థనలు అవుసరమా ? (7,8 వచనము)

సి) దేవునికి మన ప్రార్థనలు తెలియునా? (8 వచనము)

డి) మనము ఎవరికి ప్రార్థించువలెను ? (9 వచనము)

ఇ) మనము ప్రార్థించునపుడు పరలోకమందున్న తండ్రిని ఎత్తుపట్టుకొని, మహిమ పర్చవలెనా? (9 వచనము)

ఎఫ్) మన అనుదిన అవుసరతలు కొరకు దేవుని అడుగవచ్చునా ? (11 వచనము)

జి) మన పాపములను క్షమించమని దేవునిని అడుగవచ్చునా? (12 వచనము)

హెచ్) సైతానును ఎదిరించుటకు మనము దేవునికి ప్రార్థించవచ్చును? (13 వచనము)

ఐ) మనము ఇతరులను క్షమించవచ్చును? (14,15 వచనములు)

## ప్రార్థన :

సర్వశక్తియందుడైన దేవా; నీవు నాకు బయలుపర్చుకొని యున్నందుకు నీకు వందనములు. మన మధ్య ఉన్న సంబంధము ఎదుగబడుటకు, నేను నీ గూర్చి ఎక్కువగా తెలుసుకొనుటకు నాకు నేర్పుము. నేను సరియైన సమయము నీతో గడుపుటకు నాకు నేర్పుము, నేను ప్రార్థన ఎలా చేయవలెనో నాకు సహాయము చేయుము. ఈ సంగతులు యేసునామమున అడుగుచున్నాను. ఆమేన్